---

పల్లవి: హే సయ్యారే సయ్య నేనేరా అన్నయ్య భయ్యారే భయ్యా తముళ్లు మీరయ్య

పెంచింది నన్నూ మీ అభిమానము మీతోడై ఉంటాను కలకాలము
సరదాగాసంతోషాలేసయ్యాటలాడేసల్లాపంలో ||పల్లవి||

అన్నాతమ్ముళ్ల ఈ అనుబంధము ఇలలో అందరికీ అది ఆదర్శము
లోకం నా లోకం ఇక మీరేనురా ప్రాణం నా ప్రాణం మీ మీదేనురా
వేళ్ళు ఒక్కటయితె అది ఉక్కు పిడికిలిరా అందరొకటైతే అది అగ్గిపిడుగేరా
అభిమానం కురిపించే ఈ ఆంధ్రదేశం అంతా నాదే||పల్లవి||

మీరే నాకళ్ళు ఇక ఏ నాటికి మీరే తమ్ముళ్లు
ఇక ఏజన్మకీ ఎపుడూ తీరని మీ రుణమన్నదీ దైవం తెచ్చాడు ఈవరమన్నదీ
అన్న కన్నుల్లో వెలిగేటి దివ్వెలివీ అన్నగుండెల్లో పూచేటి పువ్వులివీ
నా మాటయే వేదంగా నడిచేటి తమ్ముళ్ళంటె మీరే||పల్లవి||

పెంచింది నన్నూ మీ అభిమానము మీతోడై ఉంటాను
కలకాలము సరదాగా సంతోషాలే సయ్యాటలాడే సల్లాపంలో